సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 156 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | మంగళవారం 25-08-2026

### శ్రావణమాసం మూడో శుక్రవారం
## కొత్త పార్టీని ప్రకటిస్తా



- ❖పార్టీ పేరు, జెండా, విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన విజయసాయిరెడ్డి
- ❖విజయవాడ వేదికగా పూర్తి వివరాలను వెల్లడిస్తానన్న విజయసాయి
- ❖ప్రజల గొంతుక వినిపించేందుకు ప్రతిపక్ష హోదా అక్కర్లేదని వ్యాఖ్య

తాను కొత్త పార్టీని ప్రారంభించపోతున్నట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇప్పటికే ప్రకటించిన మిగతా 2లో

### రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..
## గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

- ➢దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గోర్మే సంస్థ
- ➢ఏలూరులో ఉపరాష్ట్రపతితో కలిసి కొత్తరకం పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- ➢ఉపరాష్ట్రపతి, సీఎం చేతుల మీదుగా నాన్-జీఎంవో పాప్‌కార్న్ విత్తనం ఆవిష్కరణ
- ➢ఏలూరు జిల్లా ముసునూరులో ఆసియాలోనే అతిపెద్ద ప్రాసెసింగ్ యూనిట్
- ➢ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రముఖులు
- ➢వేలాది మంది రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని పాప్‌కార్న్ సాగుకు ప్రోత్సాహం
- ➢11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గోర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం
- ➢రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం
- ➢ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు
- ➢చింతలపూడి పథకం పూర్తి చేసి నూజివీడు రూపురేఖలు మారుస్తామని హామీ

**సీడ్ ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు**



వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామిక వేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని మిగతా 2లో

### నాడు తిరుమలను కాపాడుకున్నాం, ఇప్పుడు శబరిమల కోసం పోరాడదాం



- ➤➤విజయవాడలో జరిగిన అయ్యప్ప గురుస్వాముల రాష్ట్ర సమ్మేళనం
- ➤➤హిందూ ధర్మంపై నాస్తికులు దాడి చేస్తున్నారన్న ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్
- ➤➤శబరిమల పవిత్రతను కాపాడటానికి పోరాడాలని పిలుపు
- ➤➤అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారానికి టీటీడీ కృషి చేస్తుందని హామీ

హిందూ ధర్మం, దేవాలయ వ్యవస్థలను నాశనం చేసేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని, శబరిమల పవిత్రతను మిగతా 2లో

## 3 లక్షల మంది రష్యా కొత్త సైనికులు.. యుద్ధంలో రష్యా భారీ సన్నాహాలు

- ●రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్న ఉక్రెయిన్ - రష్యా యుద్ధం
- ●తమపై విరుచుకుపడేందుకు రష్యా సన్నాహాలు చేస్తోందని ఆరోపణ
- ●ఆయుధ సంపత్తిని భారీగా పెంచుకుంటోందని విమర్శ



ఉక్రెయిన్-రష్యా మధ్య పోరు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ మిగతా 2లో

## రాహుల్ గాంధీపై దేశానికి పెద్దగా ఆశలు లేవు.. యోగి ఆగ్రహం

- ●కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మనుస్మృతిపై చేసిన వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా స్పందించారు.
- ●బాధ్యత గల ప్రతిపక్ష నేత హోదాలో ఆయన అలా మాట్లాడాల్సింది కాదని అన్నారు.



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మనుస్మృతిపై చేసిన వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా స్పందించారు. మిగతా 2లో

### కుటుంబ విభేదాలను రాజకీయంగా
## ఉపయోగించుకుంటున్నారు



- ⌘తన కోడలి కుటుంబం టీడీపీ ఎమ్మెల్యేను కలిశారని వీడియోలో వెల్లడి
- ⌘తన కుటుంబాన్ని రాజకీయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆవేదన
- ⌘ఆరోపణలపై స్పందించిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
- ⌘పూర్తి వివరాలతో రేపు మాట్లాడతానన్న వసంతకృష్ణప్రసాద్

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ తన కుటుంబంలో తలెత్తిన వివాదంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడు రాజీవ్, కోడలు మేఘన మధ్య ఉన్న విభేదాలను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఒక టీడీపీ ఎమ్మెల్యే ప్రమేయం ఉందంటూ ఆయన విడుదల చేసిన వీడియో ప్రకటన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఈ సందర్భంగా జోగి రమేశ్ మాట్లాడుతూ, మిగతా 2లో

### నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను
## కేంద్రం అవమానించింది

- ★కొండా సురేఖ ఇష్యూ.. రేవంత్ కీలక భేటీ!
- ★అమెరికా పర్యటనకు అనుమతిపై రేవంత్ తీవ్ర ఆగ్రహం
- ★ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య
- ★విదేశాల్లో స్పందిస్తే దేశద్రోహి అనేవారని వెల్లడి
- ★అమెరికాకు తెలంగాణ అధికారులను పంపినట్లు ప్రకటన
- ★ఆక్స్‌ఫర్డ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకోనుందని వెల్లడి
- ★అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ★ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు.
- ★కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.
- ★బ్రిటన్ పర్యటనకు అనుమతించారని, కానీ అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదన్నారు.

**'నా అమెరికా పర్యటన రద్దు.. తెలంగాణ ప్రజలకే అవమానం'**



అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్రిటన్ పర్యటనకు అనుమతించారని, కానీ అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. తన పర్యటనలో ఎలాంటి దాపరికం లేదని స్పష్టం చేశారు. ఏదైనా దాపరికం ఉందని విదేశాంగ శాఖ భావిస్తే అందుకు కారణాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉన్నప్పుడే ఈ అంశంపై స్పందిస్తే మిగతా 2లో

### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



- ❄బీజేపీ ఆధ్వర్యంలో 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి'
- ❄రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు 48 గంటల దీక్ష ప్రారంభం
- ❄రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తూ, విద్యావ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరులకు నిరసనగా బీజేపీ పోరుబాట పట్టింది.

రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తూ, విద్యావ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరులకు నిరసనగా బీజేపీ పోరుబాట పట్టింది. రూ. 15వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'ఫీజుల బకాయి- బీజేపీ లడాయి' పేరిట బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు చేపట్టిన 48 గంటల మిగతా 2లో

### కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు..
## గాలింపు ముమ్మరం చేయాలి

**బాధిత కుటుంబాలకు అండగా ఉండాలి**

- ●కాకినాడ బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతు
- ●ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ●గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ
- ●ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన మరో ఇద్దరు యువకులు



తూర్పు గోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని సముద్ర తీరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా సముద్ర స్నానానికి వెళ్లిన నలుగురు యువకుల్లో ఇద్దరు భారీ అలల ఉధృతికి గల్లంతయ్యారు. మరో ఇద్దరు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మిగతా 2లో

### జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్



121 కొత్త మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు.

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. మిగతా 2లో

### 1.10 లక్షల చేరికలెక్కడ?
## 5.56 లక్షల మంది తగ్గడమే నిజం!

**బడులు ఖాళీ అవుతున్నా బాబు అబద్ధాలు!**

- ●కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ గణాంకాలే తేల్చాయి
- ●2023--24లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య 40.50 లక్షలు
- ●2025--26లో ఆ సంఖ్య 34.93 లక్షలకు పడిపోయింది
- ●మూడేళ్లలో ప్రభుత్వ బడుల్లో ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారు
- ●ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 45 వేల నుంచి 44,222కు తగ్గింది



రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చివరి ఏడాది అయిన 2023--24లో పోల్చితే 2025--26లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 5.56 లక్షలు తగ్గిందని కేంద్ర విద్యా శాఖకు చెందిన యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్--యూడీఐఎస్ఈ) మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## 3 లక్షల మంది రష్యా కొత్త సైనికులు.. యుద్ధంలో రష్యా భారీ సన్నాహాలు

కీలక వ్యాఖ్యలు చేశారు. తమపై విరుచుకుపడేందుకు రష్యా పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తోందని, అందులో భాగంగా కొత్తగా దాదాపు 3 లక్షల మంది సైనికులను సమీకరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోందని ఆయన ఆరోపించారు.డొనెట్స్క్ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా మాస్కో అడుగులు వేస్తోందని జెలెన్స్కీ తెలిపారు. సెప్టెంబరులో రష్యా పార్లమెంటరీ ఎన్నికలు ముగిసిన అనంతరం ఈ కొత్త బలగాల సమీకరణ ప్రక్రియ ఊపందుకుంటుందని అన్నారు. ఈ ఏడాది ఆరంభం నుంచి రష్యా పెద్ద సంఖ్యలో సైనికులను కోల్పోయినప్పటికీ, తన ఆయుధ సంపత్తిని భారీగా పెంచుకుంటోందని చెప్పారు. రష్యా ప్రస్తుతం ఏటా సుమారు 1,300 బాలిస్టిక్ క్షిపణులను తయారు చేసే స్థాయికి చేరుకుందని ఆరోపించారు. యుద్ధానికి ముగింపు పలికే దిశగా వచ్చే వేసవి కాలం నాటికి శాంతి చర్చలు జరిగే అవకాశం ఉండవచ్చని జెలెన్స్కీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీపై దేశానికి పెద్దగా ఆశలు లేవు.. యోగి ఆగ్రహం

బాధ్యత గల ప్రతిపక్ష నేత హోదాలో ఆయన అలా మాట్లాడాల్సింది కాదని అన్నారు. ఈ క్రమంలో.. సంప్రదాయాలు, సంస్కృతిని అవమానించేలా రాహుల్ వ్యాఖ్యలు చేస్తున్నారని, యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని యోగి మండిపడ్డారు.రాయ్‌బరేలీలో స్వాతంత్ర్య సమరయోధుడు రాణా బేని మాధవ్ బక్ష్ సింగ్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ మాట్లాడారు. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మహిళలు మనుస్మృతి సంకెళ్ల నుంచి బయటకు రావాలని వ్యాఖ్యానించారని యోగి ప్రస్తావించారు."రాహుల్ గాంధీపై దేశానికి పెద్దగా ఆశలు లేవు. కానీ భారత పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతగా ఆయనకు ప్రజాస్వామ్యంపై బాధ్యత ఉంది. దేశ సంప్రదాయాలు, వారసత్వాన్ని విమర్శించడం మీ జన్మహక్కు అని భావిస్తున్నారా?" అని యోగి ప్రశ్నించారు. మనుస్మృతి గురించి మాట్లాడే ముందు రాహుల్ గాంధీ భారతీయ గ్రంథాలను అధ్యయనం చేయాలని యోగి సూచించారు. మనువు, భారతీయ సంస్కృతి గురించి తెలుసుకోవాలంటే అథర్వవేదం, శతపథ బ్రాహ్మణం, మత్స్య పురాణం వంటి గ్రంథాలను చదవాలని అన్నారు.భారతీయ సంప్రదాయాలు, వారసత్వంపై అవగాహన లేకుండానే విమర్శలు చేయడం సరికాదని యోగి పేర్కొన్నారు. దేశ సంస్కృతిని అవమానించే వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.రాహుల్ గాంధీ గతంలోనూ అంతర్జాతీయ వేదికలపై భారత సాంస్కృతిక వారసత్వాన్ని కించపరిచేలా మాట్లాడారని యోగి ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ బయటకు వెళ్లినప్పుడు రాష్ట్రాన్ని, విదేశాలకు వెళ్లినప్పుడు దేశాన్ని అవమానిస్తున్నారని విమర్శించారు. దేశం ఉగ్రవాదంపై పోరాడుతున్న సమయంలో సైన్యాన్ని ప్రశ్నించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. సరిహద్దుల్లో సైనికులు శత్రువులతో పోరాడుతున్నప్పుడు వారి చర్యలకు ఆధారాలు అడగడం సరికాదన్నారు.అయోధ్య విరాళాల చోరీ అంశం రాజకీయంగా పెను దుమారం రేపింది. అయితే ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ వైఖరిపై యోగి విమర్శలు గుప్పించారు. అయోధ్యలో శ్రీరాముడి ఉనికిని ప్రశ్నించిన పార్టీ ఇప్పుడు ప్రజాస్వామ్యం, సంస్కృతి గురించి మాట్లాడుతోందని అన్నారు. 1975లో విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ.. ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్‌కు మాట్లాడే నైతిక హక్కు ఉందా? అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా రాయ్‌బరేలీలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో నిర్మించిన రాణా బేని మాధవ్ బక్ష్ సింగ్ పేరుతో ఆడిటోరియంను యోగి ప్రారంభించారు. ఆయన పేరుతో పోస్టల్ స్టాంపును విడుదల చేసి, స్మారక సంచికను ఆవిష్కరించారు. రాయ్‌బరేలీ జిల్లాకు ఇది చారిత్రక రోజని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఆగస్టు 22న మహారాష్ట్ర పుణెలో జరిగిన 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమంలో మహిళల హక్కులు, స్వేచ్ఛపై మాట్లాడిన రాహుల్ గాంధీ.. మనుస్మృతిలో మహిళల స్థానం గురించి ప్రస్తావించారు. "మనుస్మృతి ప్రకారం చిన్నతనంలో మహిళ తండ్రి ఆధీనంలో, యవ్వనంలో భర్త ఆధీనంలో, భర్త మరణించిన తర్వాత కుమారుల ఆధీనంలో ఉండాలని చెబుతుంది. మహిళ ఎప్పుడూ స్వతంత్రంగా ఉండకూడదనే ఆలోచనను నేను వ్యతిరేకిస్తున్నాను. ఇలాంటి భావనలు సిగ్గుచేటు" అని అన్నారాయన. అలాగే బీజేపీ, ఆరెస్సెస్‌లు మహిళలను చెరసాల బందీలుగానే చూస్తుంటాయని మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలనే ప్రస్తావిస్తూ.. యూపీ సీఎం యోగి ఇప్పుడు విమర్శలు గుప్పించారు.

## కుటుంబ విభేదాలను రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారు

"నా కోడలు మేఘన కుటుంబ సభ్యులు మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కార్యాలయానికి వెళ్లారు. కేవలం నా కుటుంబాన్ని రాజకీయంగా లక్ష్యంగా చేసుకోవాలనే దురుద్దేశంతోనే ఈ వివాదంలోకి రాజకీయాలను లాగుతున్నా రు" అని ఆరోపించారు. ఇది తనను, తన కుటుంబ సభ్యులను మానసిక ఇబ్బందులకు గురిచేసేందుకు జరుగుతున్న కుట్ర అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జోగి రమేశ్ చేసిన ఆరోపణలపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పందించారు. ప్రజాప్రతినిధిగా తన కార్యాలయానికి ఎవరైనా రావొచ్చని, ఆ క్రమంలోనే మేఘన కుటుంబ సభ్యులు కూడా తనను కలిశారని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి వివరాలతో మరుసటి రోజు స్పష్టత ఇస్తానని ఆయన వెల్లడించారు. ఈ పరిణామాలతో జోగి రమేశ్ వ్యక్తిగత కుటుంబ వివాదం కాస్తా వైసీపీ, టీడీపీ నేతల మధ్య పరస్పర రాజకీయ ఆరోపణలకు దారితీసింది.గత కొంతకాలంగా సోషల్ మీడియాలో తన కుటుంబంపై జరుగుతున్న ప్రచారంపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ స్పందించారు. తన కుమారుడు రాజీవ్, కోడలు మేఘనకు సంబంధించిన వివాదంలో తన కుటుంబాన్ని రాజకీయంగా టార్గెట్ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

నిరాహార దీక్ష పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ప్రారంభమైంది. ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా చౌక్ వద్ద దీక్ష చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించినప్పటికీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనే రామచందర్ రావు దీక్షకు దిగారు. ఫీజు బకాయిల సమస్య పరిష్కారమయ్యే వరకు ఈ పోరాటం ఆగదని పార్టీ స్పష్టం చేసింది. కార్యక్రమానికి విద్యార్థులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ పోరాటం కొనసాగుతోందన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో కాలేజీలకు వెళ్లి ఐదు లక్షల మంది విద్యార్థుల నుంచి సంతకాలు సేకరించామని, 'మా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మాకివ్వండి' అంటూ విద్యార్థులు సంతకాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. ఫీజు బకాయిల కోసం విద్యార్థులు కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేస్తే వారిపై పోలీసులు దురుసుగా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒక్కటే కాదు.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే విద్యాశాఖను నిర్వహిస్తున్నప్పటికీ విద్యా వ్యవస్థను గాలికొదిలేశారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.1,000 కోట్లు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించి ఇప్పటివరకు రూ.1,000 కూడా ఇవ్వలేదన్నారు. గత బీఆరఎస్ ప్రభుత్వం దాదాపు రూ.8 వేల కోట్ల ఫీజు బకాయిలు పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం మరో రూ.4 వేల కోట్లు చేర్చిందని, దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీలు అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేకపోతున్నాయని, విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని తెలిపారు. యూత్ డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.

## శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా

సంగతి తెలిసిందే. ఈ విషయానికి సంబంధించి ఆయన ఈరోజు మరింత క్లారిటీ ఇచ్చారు. శ్రావణమాసం మూడో శుక్రవారం నాడు తన నూతన రాజకీయ పార్టీకి సంబంధించిన పేరు, జెండా, విధివిధానాలు మరియు పూర్తి ప్రణాళికను విజయవాడ వేదికగా అధికారికంగా వెల్లడిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై పోరాడేందుకు, ప్రజల తరఫున గొంతుక వినిపించేందుకు చట్టసభల్లో ప్రత్యేకంగా ప్రతిపక్ష హోదా ఏమీ అవసరం లేదని విజయసాయి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ మాత్రమే ఏకైక ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. సాధారణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి సమస్యలను నేరుగా సభల వరకు తీసుకెళ్లేందుకు ఒక బలమైన స్వతంత్ర రాజకీయ వేదికను ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని తెలిపారు. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయంలో కొత్త ప్రకంపనలు సృష్టించారు. గతంలోనే తాను నూతన రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు ప్రకటించిన విజయసాయి.. తాజాగా పార్టీని ఎప్పుడు ప్రకటిస్తారో వెల్లడించారు. శ్రావణమాసం మూడో శుక్రవారం నాడు కొత్త పార్టీకి సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడిస్తానని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు, ప్రజల తరఫున పోరాడేందుకు ప్రత్యేకంగా ప్రతిపక్ష హోదా ఏమీ అవసరం లేదని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఏకైక ప్రతిపక్షంగా వైసీపీ మాత్రమే ఉందన్నారు.

## నాడు తిరుమలను కాపాడుకున్నాం, ఇప్పుడు శబరిమల కోసం పోరాడదాం

కాపాడటానికి అయ్యప్ప భక్తులు, హిందూ సమాజం నడుం బిగించాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం జరిగిన అయ్యప్ప గురుస్వాముల రాష్ట్ర సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, నాస్తికులు, కొందరు అన్యమతస్థులు హిందూ ధర్మంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తిరుమలలో ఏడుకొండలను రెండు కొండలుగా మార్చేందుకు, ఆచారాలను మార్చేందుకు ప్రయత్నాలు జరిగాయని గుర్తు చేశారు. అప్పుడు హిందూ సమాజం పోరాడి తిరుమల పవిత్రతను కాపాడుకుందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు శబరిమల రక్షణకు కూడా పోరాడాలన్నారు. "స్వామియే శరణమయ్యప్ప అంటూనే, ధర్మాన్ని నాశనం చేసే శక్తుల పీచమణిచేందుకు కూడా సిద్ధం కావాలి" అని ఆయన ఉద్బోధించారు.ఈ సమావేశంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కేరళలోని ప్రభుత్వం మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. గతంలో టీటీడీ నిధులపై జరిగిన చర్చను ప్రస్తావిస్తూ, "వెంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ, వడ్డీ వ్యాపారి కాదు" అని తాను అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు.టీటీడీ చట్టం ప్రకారం ఇతర దేవాలయాల్లో అన్నప్రసాదం అందించేందుకు అవకాశం ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేలా మాధవ్‌తో చర్చిస్తామన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో భక్తులు లేవనెత్తిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఇది కేవలం అయ్యప్ప భక్తుల సమస్య కాదని, యావత్ హిందువుల సమస్యగా భావించి పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు

# నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

తనను దేశద్రోహి అంటారని రేవంత్ అన్నారు. అందుకే భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత స్పందిస్తున్నానని చెప్పారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడమే తన పర్యటన ఉద్దేశమని తెలిపారు.అమెరికా పర్యటనకు తాను వెళ్లలేకపోయినా రాష్ట్ర అధికారులు అక్కడికి వెళ్లారని రేవంత్ చెప్పారు. పెట్టుబడులు, అంతర్జాతీయ సంస్థలతో సంబంధాల విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోబోతున్నామని తెలిపారు.గుజరాత్ సీఎంకు విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తున్నారని రేవంత్ అన్నారు. తెలంగాణ సీఎంకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇది వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. గుజరాత్ గుత్తాధిపత్యానికి ఇదే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు .తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడాన్ని అడ్డుకోవడమే కేంద్రం నిర్ణయం ఉద్దేశమని రేవంత్ విమర్శించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీ ఎంపీలకు అవసరం లేదా అని నిలదీశారు.గుజరాత్ ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. తన పర్యటనకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై ఆయన సోమవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు తెలంగాణ ముఖ్యమంత్రిగా నా విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం సరైనది కాదు. ఈ వైఖరిని అందరూ తప్పుబడుతున్నారు. 'వికసిత్ భారత్' ప్రణాళికలో భాగంగానే మేము 'తెలంగాణ రైజింగ్ 2047'ను ప్రకటించాం. ముఖ్యంగా విద్యా, క్రీడా రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటనను తలపెట్టాం. లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్రం, అమెరికా వెళ్లేందుకు మాత్రం నిరాకరించింది.అమెరికా పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించలేదనే కారణంతోనే కేంద్రం అనుమతి నిరాకరించిందంటూ బీజేపీ నేతలు చేస్తున్న ప్రచారంలో నిజం లేదు. కొందరు బీజేపీ నేతలు కావాలనే కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారు. నేను లండన్, అమెరికా పర్యటనల పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి ముందుగానే అందించా.కేంద్రం కేవలం రాజకీయ కారణాలతోనే నా అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించింది. నా పర్యటనను అడ్డుకోవడం అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్ని అవమానించడమే. కేంద్రం నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలి. ఇది నాకు జరిగిన అవమానం కాదు.. తెలంగాణ జరిగిన అవమానం. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిస్తోంది. ఈ వివక్షను సహించేది లేదు. పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తాం. తెలంగాణ బీజేపీ ఎంపీలకు అభివృద్ధి అవసరం లేదా?. కేంద్రం తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. ఒక రాష్ట్ర సీఎం పర్యటనను అడ్డుకోవడం ఆషామాషీ కాదు. నా పర్యటనను అడ్డుకోవచ్చు. కానీ ఆలోచనను కాదు. సీఎం పర్యటనను అడ్డుకోవడం అంటే తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. విదేశాల్లో ఉండి మాట్లాడితే దేశ ద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి మాట్లాడుతున్నా' అని వ్యాఖ్యానించారు. విదేశీ పర్యటన రద్దు తర్వాత హైదరాబాద్‌కు తిరిగొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. రాష్ట్ర కాంగ్రెస్‌లో నెలకొన్న పరిణామాలపై దృష్టి సారించారు. సాయంత్రం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన సమావేశం కానున్నారు. ఈ భేటీలో మంత్రి కొండా సురేఖ వ్యవహారం, పార్టీలో క్రమశిక్షణ అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంతో సీఎం రేవంత్‌రెడ్డి తన విదేశీ పర్యటనను కుదించుకుని లండన్ నుంచి తిరిగి వచ్చారు. అమెరికా పర్యటనకు రాజకీయ అనుమతి లభించలేదని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించగా.. కాంగ్రెస్ పార్టీ ఈ పరిణామాలపై తీవ్రస్థాయిలో మండిపడింది. దీనిపై తిరిగి వచ్చాక అన్ని విషయాలు మాట్లాడతానని సీఎం రేవంత్ అన్నారు. ఇక రాష్ట్ర కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ ఫ్యామిలీ వ్యవహారం కూడా చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖ కూతురు సుస్మిత పటేల్(చిట్టక్క) సీఎం రేవంత్ రెడ్డికి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడడాన్ని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తట్టుకోలేకపోతున్నారు. ఇప్పటి కే ఈ విషయమై క్రమశిక్షణా కమిటీకి వాళ్లంతా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీఎంతో తమ అభిప్రాయా లను పంచుకోనున్నారు. మరోవైపు.. కొండా సురేఖ ఎపిసోడ్‌తో పాటు వనపర్తిలో చిన్నారెడ్డి–ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఆదిలా బాద్ నేతలు కంది శ్రీనివాస్‌రెడ్డి–అల్లూరి సంజీవరెడ్డి గొడవ, అలాగే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారంపై కూడా చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇటు.. కూతురు కొండా సుస్మిత వ్యాఖ్యలతో కొండా సురేఖ చిక్కుల్లో పడ్డారు.

# రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి.. గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

అభివృద్ధి చేసిన 'గౌర్మే పాప్‌కార్నికా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో కలిసి నూజివీడు సమీపంలోని ముసునూరులో జరిగిన గౌర్మే సంస్థ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, కొత్తరకం పాప్ కార్న్ సీడ్ ను ఆవిష్కరించారు. సంస్థ విజయగాథను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఆయన ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఒకప్పుడు మన దేశంలో అమ్ముడైన ప్రతి పాప్‌కార్న్ గింజపై మనం ఖర్చు చేసిన డబ్బులో 70 శాతానికి పైగా బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు వెళ్లేది. కానీ, గౌర్మే సంస్థ కృషితో ఇప్పుడు ఆ 70 శాతం ఆదాయం మన దేశ రైతులకే దక్కుతోంది. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. ఇది మనందరికీ గర్వకారణం" అని ప్రశంసించారు. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు.వ్యవసాయ రంగంలో విలువ జోడింపు ప్రాధాన్యతను వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా, అరటి, మామిడి, మిరప, పసుపు, పామాయిల్ వంటి ఎన్నో వాణిజ్య పంటలు పండుతున్నాయి. అయితే, వాటిని ప్రాసెస్ చేసి, బ్రాండ్ సృష్టించి అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడే రైతు రాజుగా ఎదుగుతాడు. గౌర్మే సంస్థ పొలం నుంచి వినియోగదారుడి వరకు ట్రేసబిలిటీతో ఒక పక్కా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇదే మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర పంటలకు కూడా వర్తింపజేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్న ఆక్వా ఉత్పత్తుల్లో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెస్ అవుతోందని, దీనిని 60-70 శాతానికి పెంచగలిగితే ఉపాధి అవకాశాలు, విదేశీ మారక ద్రవ్యం భారీగా పెరుగుతాయని విశ్లేషించారు.రాష్ట్రంలో నీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో 52 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. అయినప్పటికీ, గతంలో నిర్మించిన పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి రైతులను కొంతవరకు ఆదుకోగలిగాం. నూజివీడు ప్రాంత భవిష్యత్తును మార్చే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును న్యాయపరమైన అడ్డంకులు తొలగించి త్వరలోనే పూర్తి చేస్తాం. దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఆగస్టు 31న జాతికి అంకితం చేస్తున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని అందిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.దేశంలోని నదుల అనుసంధానం ఆవశ్యకతను నొక్కిచెబుతూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ ఆశయానికి మద్దతునివ్వడం అభినందనీయమన్నారు. "గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదులను అనుసంధానిస్తే నాలుగు దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. ఇదే స్ఫూర్తితో గంగ–బ్రహ్మపుత్ర నదుల నీటిని కూడా సద్వినియోగం చేసుకోగలిగితే దేశ భవిష్యత్తు అప్రతిహతంగా ముందుకు సాగుతుంది" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. టెక్నాలజీని వ్యవసాయంతో అనుసంధానించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి వస్తే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని సూచించారు. గౌర్మే సంస్థ చూపిన 'అవుట్ ఆఫ్ బాక్స్' ఆలోచనా విధానం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి వినూత్న స్టార్టప్‌లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు జిల్లా, ముసునూరు మండలంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సంయుక్తంగా కీలక ఆవిష్కరణ చేశారు. దేశంలోనే తొలిసారిగా అభివృద్ధి చేసిన నాన్–జీఎంవో (జన్యుపరమైన మార్పులు లేని) పాప్‌కార్న్ మెయిజ్ హైబ్రిడ్ విత్తనాన్ని వారు లాంఛనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ముసునూరు మండలం కాత్రేనిపాడు వద్ద ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌లు ఉపరాష్ట్రపతిని సాదరంగా ఆహ్వానించి వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేశారు.'గౌర్మే పాప్‌కార్నికా' సంస్థ ఆధ్వర్యంలో ఈ నూతన హైబ్రిడ్ వంగడాన్ని అభివృద్ధి చేశారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాసెసింగ్ కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం విశేషం. ఈ సంస్థ ఇప్పటికే దేశవ్యాప్తంగా వేలాది మంది రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని, వేల ఎకరాల్లో పాప్‌కార్న్ సాగును ప్రోత్సహిస్తోంది. దేశంలోని అనేక మల్టీప్లెక్సులు, సినిమా థియేటర్లకు పాప్‌కార్న్ సరఫరా చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది.నాన్–జీఎంవో వంటి ఆరోగ్యకర మైన ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్ లోనూ ఏపీ రైతులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన ఆవిష్కరణ స్థానిక రైతులకు గొప్ప వరం కానుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు.. గాలింపు ముమ్మరం చేయాలి

గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఈ ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను తక్షణమే ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలతో పాటు మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, స్థానిక మత్స్యకారుల సహాయాన్ని కూడా తీసుకోవాలని సూచించారు.

## అసలేం జరిగిందంటే..

కాకినాడ గ్రామీణ మండలం సూర్యారావుపేట పరిధిలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద ఆదివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. చీడిగ గ్రామానికి చెందిన కవల సోదరులు అనసూరి వీరబాబు, శ్రీగణేశ్ సాయిరామ్.. తమ స్నేహితులైన పడాల యువకిశోర్ (ఇంద్రపాలెం), కాదా ఆదిత్య వెంకట సందీప్ కుమార్‌తో కలిసి సముద్ర స్నానానికి వెళ్లారు. వీరంతా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద కెరటం వీరబాబు, యువకిశోర్‌ను సముద్రంలోకి లాక్కెళ్లింది.ప్రమాదాన్ని గమనించిన బీటెక్ విద్యార్థి శ్రీగణేశ్ సాయిరామ్, మరో ఇంటర్ విద్యార్థి సందీప్ కుమార్ సురక్షితంగా బయటపడ్డారు. వారిని స్థానికులు హుటాహుటిన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. గల్లంతైన వారిలో ఒకరు కవల సోదరుడు కావడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ప్రస్తుతం పోలీసులు, సహాయక బృందాలు సముద్రంలో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బాధితుల కుటుంబాలకు అందుబాటులో ఉండి, వారికి ధైర్యం చెప్పాలని, సహాయక చర్యల వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీకి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడలోని గుర్రాల బీచ్ వద్ద అలల ఉధృతి కారణంగా ఇద్దరు యువకుల గల్లంతుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. యువకుల గల్లంతుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ నుంచి వివరాలు తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం చేపడుతున్న గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలు, మెరైన్ పోలీసు, కోస్టు గార్డుతో పాటు స్థానిక మత్స్యకార సమూహాల సహకారాన్ని కూడా తీసుకోవాలని సూచించారు. వారి కుటుంబాలకు అందుబాటులో ఉంటూ, ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. నిన్న(ఆదివారం) నలుగురు స్నేహితులు వీరబాబు, శ్రీగణేష్ సాయిరాం, యువ కిశోర్, ఆదిత్య వెంకట సందీప్‌కుమార్ కలిసి కాకినాడాలోని గుర్రాల బీచ్‌కు వెళ్లారు. ఎవరూ లేని ప్రదేశంలో నలుగురు కలిసి సముద్రంలో స్నానానికి వెళ్లగా అలల ఉధృతికి యువ కిశోర్, వీరబాబు గల్లంతయ్యారు. మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వీరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గల్లంతైన ఇద్దరికి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి

# 1.10 లక్షల చేరికలెక్కడ? 5.56 లక్షల మంది తగ్గడమే నిజం!

గణాంకాలు తేల్చిచెబుతుంటే.. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని పదే పదే ప్రచారం చేసుకుంటోందంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆధారం లేని ప్రకటనలు చేయడం, ఆ తర్వాత అధికారిక గణాంకాలతో దొరికిపోవడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందంటూ చంద్రబాబు సర్కార్‌కు చురకలంటించారు. 'యుడైస్‌ం' గణాంకాలను ఉటంకిస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యా రంగంలో కూటమి సర్కార్ అనుసరిస్తున్న తీరును కడిగిపారేశారు. విప్లవాత్మక సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి అడుగూ ముందుకు వేసిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు తగ్గుతున్నాయని, విద్యార్థుల సంఖ్య పడిపోతుండగా.. ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని ఎత్తిచూపారు. ఇది ప్రభుత్వ పాఠశాల విద్యా రంగంలో ఆందోళనకర పరిణామమంటూ 'ఎక్స్'లో తన ఖాతాలో ఆదివారం వైఎస్ జగన్ పోస్టు చేశారు. వైఎస్ జగన్ ఆ పోస్టులో ఏమన్నారంటే..

బాబు ప్రభుత్వ డొల్ల ప్రచారం.. ఈ లెక్కలే సాక్ష్యం..

'మా ప్రభుత్వ చివరి ఏడాది అయిన 2023--24తో పోలిస్తే 2025--26లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు భారీగా తగ్గిపోయింది. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం, ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని పదే పదే ప్రచారం చేసుకుంటోంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగిందనడానికి ఇదే నిదర్శనమని చెప్పుకుంటోంది. ఆధారం లేని ప్రకటనలు చేయడం, ఆ తర్వాత అధికారిక గణాంకాలతో దొరికిపోవడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. 2023--24 విద్యా సంవత్సరంతో పోల్చితే 2025--26లో ప్రభుత్వ పాఠశాలల్లో 5,56,666 మంది విద్యార్థులు తగ్గినట్లు వెల్లడిస్తున్న యూడైస్ ప్లస్ నివేదిక 2023--24 విద్యాసంవత్సరంతో పోల్చితే 2025--26లో ప్రభు త్వ పాఠశాలల సంఖ్య 45 వేల నుంచి 44,222కు, ఎయిడెడ్ పాఠశాలల సంఖ్య 991 నుంచి 797కు తగ్గినట్లు వెల్లడిస్తున్న యూడైస్ ప్లస్ నివేదిక ' నిజంగా 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? కానీ కేంద్ర విద్యాశాఖకు చెందిన 'యూడైస్' వెల్లడించిన అధికారిక గణాంకాలు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. 2023--24 విద్యా సంవత్సరం, 2025--26 విద్యా సంవత్సరంతో పోల్చి చూస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయింది. అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారు. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 45 వేల నుంచి 44,222 కు తగ్గిపోయింది. ఇంకా ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల సంఖ్య కూడా 991 నుంచి 797కు పడిపోయింది. ' అలా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గిపోతుంటే ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం పెరుగుతు న్నారు. ప్రైవేటు విద్యా సంస్థలతో టీడీపీకి ఉన్నఅపవిత్ర సంబంధం కారణంగానే.. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేటు విద్యా రంగంలో నారాయణ, శ్రీచైతన్య, భాష్యం, విజ్ఞాన్, గీతం వంటి సంస్థల ఆధిపత్యం ఉంది. ఈ సంస్థలతో టీడీపీకి ఉన్న అపవిత్ర సంబంధాల కారణంగానే ప్రభుత్వ విద్యావ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీన పరుస్తూ, ప్రైవేటు విద్యా సంస్థల అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం బాట వేస్తోందన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

# జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్

మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.'జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్' అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టకుండా మద్యం వ్యాపారంపై ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రశ్నించారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లిక్కర్ అమ్మకాలపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు.తెలంగాణలో కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నట్లు ఆదివారం ప్రకటన వెలువడింది. సుమారు 18 కంపెనీలకు చెందిన మద్యం సరఫరాదారులు ఈ బ్రాండ్లను రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది.రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంలో మీనమేషాలు లెక్కిస్తూ 121 మద్యం బ్రాండ్ల నోటిఫికేషన్లు మాత్రం ఆఘమేఘాల మీద విడుదల చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. 121 రకాల మద్యం బ్రాండ్స్ కు నోటిఫికేషన్ ఇవ్వడంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. యువత భవిష్యత్తుకు భరోసా ఇచ్చే జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వని మీకు, మద్యం వ్యాపారానికి మాత్రం ఇంత తొందర ఎందుకు? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

మద్యంపైనే శ్రద్ధా?:

నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం కంటే మద్యం అమ్మకాలపైనే ప్రభుత్వానికి ఎక్కువ శ్రద్ధా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యువత డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి, జాబ్స్ కోసం ఎదురు చూస్తుంటే, ప్రభుత్వం మద్యం షాపులు పెంచి, బ్రాండ్లు పెంచి, డబ్బు వసూలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. టైమ్?కు యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేని ఈ చేతగాని సర్కారు.. మద్యం షాపులకు, బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్ ఇస్తున్నదన్నారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో మోసం చేశారని, ఇక రాజీవ్ యువ వికాసం.. వికసించక ముందే వాడిపోయిందని ఎద్దేవా చేశారు. రేవంత్ పగ.. యువత దగ అన్నట్లుగా తయారైందన్నారు.

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లోకి యువతకు ఆహ్వానం,

## యువత కు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు...

## రాబోయే ఎన్నికలకు సిద్ధం కండి: డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

**డోన్ టౌన్, ఆగస్టు 24,(సీమ కిరణం న్యూస్):** యువత కాంగ్రెస్ పార్టీ లోకి రావాలని నంద్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి జిల్లా యువకులకు కు పిలుపుఇచ్చారు, స్థానిక డోన్ లో పార్టీ కార్యాలయములో సోమవారం ఉదయం జిల్లా స్థాయి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశము నంద్యాల డీసీసీ అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి అధ్యక్ష్యతన జరిగింది ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ మెంబర్,ఉ కర్నూల్ జిల్లా ఇంచార్జి జె. లక్ష్మి నరసింహ యాదవ్ పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు, ముఖ్యంగా టిడిపి ది రెడ్ బుక్',అని,వైసీపీ ది డిజిటల్ బుక్ అని ప్రజలను, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అయితే మన పార్టీ (కాంగ్రెస్ పార్టీది) లి'పీపుల్స్ బుక్'లిప్రజా బుక్ అని,ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ 'పీపుల్స్ బుక్' ను ఏర్పాటు చేసిందని, కూటమి నాయకులు చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారని, పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రజల చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధమని అన్నారు, రైతుల సమస్యలు, నిరుద్యోగం, నీట్ పేపర్ లీక్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాల తీరుపై విమర్శలు చేశారు,రాష్ట్రములో కరువు కోరలు అలముకున్నాయి, అందుకు రైతులను ఆదుకోవడానికి తక్షణ సహాయంక్రింద ఎకరాకు 50 వేలు అందించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వైసీపీ, కూటమి నేతల వ్యవహారశైలిపై మండిపడ్డారు. ప్రజా సమస్యలపై వైసీపీ అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం, అసెంబ్లీకి వెళ్లకపోవడాన్ని ప్రశ్నించారు,ఇలాంటి పార్టీలకు ప్రజలు ఓట్లు వేస్తే రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నారు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు,రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమములో బనగానపల్లె ఇన్‌చార్జి బాలు యాదవ్, ఆళ్లగడ్డ ఇన్‌చార్జి భరగోడ్ల హుస్సేన్ బాష, నందికొట్కూరు ఇన్‌చార్జి తేనే నాగరాజు, నంద్యాల టౌన్ అధ్యక్షులు మస్తాన్ వలి, పాణ్యం అర్బన్ ఇన్‌చార్జి రజాక్ వలి, డీసీసీ ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్, ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్, కార్యదర్శి ఆర్. గోపినాథ్ రావు, బేతంచెర్ల, ప్యాపీలి, డోన్ మండల అధ్యక్షులు ధోని రామాంజనేయులు, శనిగాల మహీంద్ర నాయుడు,పఠాన్ మహమ్మద్ హుస్సేన్, స్టేట్ మైనారిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ మాజిద్ మౌలానా, కాంగ్రెస్ మహిళా నేతలు న్యాయవాది భారతి, లక్ష్మీదేవి, నాయకులు గిడ్డయ్య, నాగన్న,ఎస్ ఎమ్ వెంకటేశ్వర్లు,,బాలు, సురేష్, రాజ్ కుమార్, సూరి,అప్పన్న, ఇంతియాజ్, మస్తాన్ బాష, ఎమ్.రామకృష్ణ, మల్లికార్జున,సికిందర్ శివరాముడు ,కుమార్,రామాంజినేయులు, మద్దిలేటి, షాషా వలి,మాషుమ్, జలీల్, సెక్షవలి, మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల భద్రతే లక్ష్యం..

## గూడూరు ఎస్ఐ రాజా కుల్లాయప్ప

## గూడూరు పోలీసుల అవగాహన కార్యక్రమం

## విద్యార్థినులకు చట్టాలు, భద్రతపై గూడూరు పోలీసుల అవగాహన





**గూడూరు, ఆగస్టు 24, (సీమకిరణం న్యూస్):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గూడూరు ఎస్ఐ రాజా కుల్లాయప్ప ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది విద్యార్థినులకు పలు సామాజిక అంశాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజా కుల్లాయప్ప మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న నేరాల పట్ల విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో ధైర్యంగా పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.

**అవగాహన కల్పించిన ముఖ్యాంశాలు:**

బాల్య వివాహాల నివారణ: చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల సమాచారం తెలిస్తే వెంటనే 1098 ఉచిత హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు.

**మహిళా భద్రత ఉ ఈవ్ టీజింగ్:**

విద్యార్థినుల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని, వేధింపులకు గురైతే అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

**సైబర్ నేరాలు:**

ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, సైబర్ నేరాల బారిన పడితే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

**మాదకద్రవ్యాల నిరోధం:**

మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే తీవ్ర దుష్పరిణామాలను వివరించి, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు సహకరించాలని, దీనికై 1972 హెల్ప్‌లైన్ ఉపయోగించాలని పిలుపునిచ్చారు.

**ట్రాఫిక్ నిబంధనలు & దొంగతనాల నివారణ:**

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 95 అర్జీలు

## ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించాలని అధికారులకు ఆదేశాలు



**కర్నూలు క్రైమ్, ఆగస్టు 24, (సీమకిరణం న్యూస్):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలపై త్వరితగతిన స్పందించి, విచారణ జరిపి బాధితులకు చట్టప్రకారం న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్పష్టం చేశారు. సోమవారం కర్నూలు కొత్తపేట లోని 2-టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఎస్పీ నేరుగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 95 ఫిర్యాదులు నమోదయ్యాయి.

**ప్రధానంగా నమోదైన కొన్ని మోసం కేసులు:**

**ఐటీ ఉద్యోగం పేరిట మోసం:**

హైదరాబాద్‌లో ఐటీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి హైదరాబాద్‌కు చెందిన సల్మాన్ రూ. 3.60 లక్షలు తీసుకుని మోసం చేశాడని కర్నూలు వన్ టౌన్‌కు చెందిన ప్రకాష్ నాయక్ ఫిర్యాదు చేశారు.

**నకిలీ బంగారం విక్రయం:**

రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు తొలుత మంచి బంగారం శాంపిల్స్ చూపించి, రూ. 10 లక్షలు తీసుకున్నాక నకిలీ బంగారం ఇచ్చి పరారయ్యారని ఆదోని పట్టణానికి చెందిన తాహేర్ భాషా వాపోయారు.

**జెప్టో ఫ్రాంచైజీ పేరుతో సైబర్ మోసం:**

జెప్టో ఫ్రాంచైజీ ఇస్తామంటూ ప్రాసెసింగ్ ఫీజు, అడ్వాన్స్ పేరిట విడతలవారీగా రూ. 9.15 లక్షలు కాజేసారని, ఆ డబ్బును రికవరీ చేయాలని ఆదోని హనుమాన్ నగర్‌కు చెందిన సతీష్ విన్నవించారు.

**ఉద్యోగాల పేరుతో దగా :**

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 1 లక్ష తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండలం దూపాడుకు చెందిన జస్వంత్ కోరారు.

**ఫైనాన్స్ సంస్థ వేధింపులు :**

స్మాల్ ఫైనాన్స్ ద్వారా రూ. 6 లక్షల రుణం తీసుకుని, మిగిలిన మొత్తం చెల్లించలేకపోవడంతో ఇంటిని వేలం వేసి సీజ్ చేశారని, డబ్బులు కట్టేందుకు కొంత గడువు ఇప్పించాలని ఓర్వకల్లు మండలం ఉప్పలపాడుకు చెందిన ఆవుల పుల్లయ్య ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణమే విచారణ జరిపి న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, పార్థసారథి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో మట్కా, నాటుసారా విక్రయాలపై పోలీసుల దాడి



**కర్నూలు క్రైమ్/ వెల్దుర్తి, ఆగస్టు 24 (సీమకిరణం న్యూస్):** వెల్దుర్తి పట్టణంలో మట్కా, నాటుసారా విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు సోమవారం మధ్యాహ్నం ఎల్లమ్మ టెంపుల్ రోడ్డులోని గంగమ్మ గుడి వద్ద దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారాతో పాటు మట్కా నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు ప్రజల నుంచి మట్కా డబ్బులు వసూలు చేసి, సెల్‌ఫోన్ ద్వారా ఆన్‌లైన్ మట్కా యాప్‌లో నగదు పెట్టి, మిగిలిన మొత్తాన్ని సొంత అవసరాలకు వినియోగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. మట్కాతో పాటు నాటుసారా విక్రయిస్తున్నట్లు కూడా పోలీసులు తెలిపారు. పట్టుబడిన రామకృష్ణ వద్ద 7 లీటర్ల నాటుసారా, రూ.14,910 నగదు, ఒక మట్కా చీటీ, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. రామానాయుడు వద్ద 6 లీటర్ల నాటుసారా, రూ.15,140 నగదు, రెండు మట్కా చీటీలు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మూడో నిందితుడు పరమేష్ వద్ద 5 లీటర్ల నాటుసారా, రూ.14,000 నగదు, ఒక సెల్‌ఫోన్, ఒక మట్కా చీటీ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తంగా ముగ్గురి వద్ద నుంచి 18 లీటర్ల నాటుసారా, రూ.44,050 నగదు, నాలుగు మట్కా చీటీలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్దుర్తి ఎస్ఐ నరేష్ తెలిపారు. మట్కా, అక్రమ నాటుసారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## 14 మంది వైసీపీ నేతలు పై కేసు నమోదు




**డోన్ టౌన్, ఆగస్టు 25,(సీమ కిరణం న్యూస్):** డోన్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చేతులమీదుగా అనధికారికంగా ప్రారంభించారని ఎంపీడీవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి 14 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని. ఇంకా కొందరిని అదుపులోకి తీసుకోవాలని డి.ఎస్.పి శ్రీనివాసులు పత్రికాముకంగా తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరచబోతున్నామని తెలిపారు. కేసు నమోదైన వారిలో కొందరు కొద్దిరోజుల క్రితం మాజీ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ రివర్సన్ పై అక్రమంగా మున్సిపల్ కార్యాలయంలో స్వీట్లు పంచుకొని ఉద్యోగుల విధులకు విగాథం కలిగించడం జరిగింది. పర్మిషన్ లేకుండా ర్యాలీలు నిర్వహించడం, సోషల్ మీడియాలో ప్రజలకు తప్పుడు సంకేతాలను తీసుకెళ్లడం వంటివి చేపడితే వారిపై కేసు నమోదు చేయడం జరుగునని హెచ్చరించారు.

## వీరన్నగట్టు భూములకు రీసర్వే ఊరట

### 300 ఎకరాల సాగుదారులకు పరిష్కారం దిశగా అడుగులు

### టీడీపీ నాయకుల చొరవతో అధికారుల స్పందన



**వెల్దుర్తి,ఆగస్టు 24 (సీమకిరణం న్యూస్ ):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో విషయాల్లో వీరన్నగట్టు పరిసర ప్రాంత భూముల విషయంలో ఏళ్లుగా నెలకొన్న సందిగ్ధతకు ఎట్టకేలకు తెరపడనుంది. సాగులో ఉన్న భూములపై స్పష్టత కల్పించేందుకు రెవెన్యూ అధికారులు సోమవారం క్షేత్రస్థాయిలో రీసర్వే ప్రక్రియను ప్రారంభించారు. దీంతో సుమారు 300 ఎకరాలకు పైగా సాగు చేసుకుంటున్న రైతులకు పెద్ద ఊరటలభించినట్లయింది. వీరన్నగట్టు పరిసర ప్రాంతాల్లో వందలాది మంది రైతులు దశాబ్దాలుగా భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. అయితే, ఈ భూములు అటవీ (ఫారెస్ట్) శాఖ పరిధిలోకి వస్తాయన్న ప్రచారంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తమ సాగు భూములకు స్పష్టమైన హక్కులు, రికార్డులు కల్పించాలని రైతులు పలుమార్లు అధికారులనువేడుకున్నారు. ఈ సమస్యను వెల్దుర్తి మండల టీడీపీ మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్, సొసైటీ సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి మండల, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల వద్ద ఉన్న ఆధారాలు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను వివరించి రీసర్వే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వారి చొరవపై అధికారులు సానుకూలంగా స్పందించి రీసర్వే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ రీసర్వే ద్వారా సాగుదారులకు ప్రత్యేకంగా ఎల్పీఎం (ఖ్రావీ) నంబర్లు కేటాయించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సర్వే ప్రారంభం కావడంతో భూ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన టి. బలరాం గౌడ్, బొమ్మన రమాకాంత్ రెడ్డిలతో కార్యకర్తలు మరియు రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## రైతులకు గుడ్ న్యూస్.. పీఎం కిసాన్ నిధుల విడుదలపై క్లారిటీ.. అకౌంట్లోకి రూ.2 వేలు అప్పుడే..

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 24వ విడతపై క్లారిటీ ఇచ్చింది. రైతులు ఎప్పుడెప్పుడా అని ఈ నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. వారికి ప్రభుత్వం శుభవార్త అందించింది. త్వరలోనే నిధుల విడుదలకు ముహూర్తం ఫిక్స్ చేసింది. దీంతో రైతులు వీటి కోసం ఎదురుచూస్తున్నారు. పీఎం కిసాన్ డబ్బులు అకౌంట్లో ఎప్పుడు పడతాయనేది చాలామంది రైతులు ఎదురుచూస్తున్నారు. 23 విడత డబ్బులను ఈ ఏడాది జూన్‌లో జమ చేయగా.. 24 విడత డబ్బుల కోసం రైతులు చూస్తున్నారు. వానాకాలం సీజన్ మొదలుకావడంతో పంట సాగు కూడా మొదలుపెట్టారు. దీంతో పీఎం కిసాన్ సాయం కూడా నిరీక్షిస్తున్నారు. అయితే ఈ నిధులు అకౌంట్లో ఎప్పుడు పడతాయనే విషయంపై క్లారిటీ వచ్చింది. అక్టోబర్‌లో 24వ విడత నిధులను కేంద్రం జమ చేసే అవకాశముంది. ఈ విడత కింద అర్హులైన రైతుల ఖాతాల్లో రూ.2 వేలు జమ చేయనుంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

### ఎస్సై అనిల్ కుమార్




**ప్యాపిలి ఆగస్టు 24 (సీమ కిరణం న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్సై అనిల్ కుమార్ హెచ్చరించారు. ప్యాపిలి మండలం జలదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నమోదైన కేసులో షేక్ దౌలా (33) కు డోన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్. నూరుల్లా రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు జలదుర్గం ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ.మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా వాహనం నడిపే వ్యక్తి ప్రాణాలతో పాటు రహదారిపై ప్రయాణించే అమాయక ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే కేసులు నమోదు చేసి, నిందితులను కోర్టు ముందు హాజరుపరుస్తామని ఎస్సై తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించాలి

### కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష

### రైతులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం

### కరువు పరిస్థితులపై వివరించిన శ్రీహర్ష

### పంటల బీమా చెల్లింపులు చేపట్టాలి

### గుండ్రేవుల డీపీఆర్ పనులు వేగవంతం చేయాలి

### రైతుల వలసలను అరికట్టాలి





**కర్నూలు (ప్రతినిధి, ఆగస్టు 24, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభించాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో రైతులతో కలిసి కలెక్టర్ డాక్టర్ ఏ.సిరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జాతీయ కరువు నిర్వహణ విధానం మార్గదర్శకాల ప్రకారం కర్నూలు జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించే అధికారిక అంచనా ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. వర్షాభావంతో పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్‌కు వివరించారు. రైతుల వలసలను అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతుల తరపున ప్రభుత్వం పంటల బీమా మొత్తాన్ని ముందుగా చెల్లించి, బీమా క్లెయిమ్ మొత్తం వచ్చిన అనంతరం సర్దుబాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్ పనులను వేగవంతం చేసి, ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లాలో రైతుల జీవనోపాధిని కాపాడేందుకు తక్షణ పరిపాలనా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేపియస్ సభ్యులు పులకుర్తి భాస్కర్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు, నౌషద్ భాష, సి,బెలగల్ పరమేష్, బి,తాండ్రపాడు వెంకటేష్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శబ్ద కాలుష్యంపై ట్రాఫిక్ పోలీసుల కొరడా

### 55 వాహనాలపై ఈ-చలాన్లు.. మోడిఫైడ్ సైలెన్సర్లు, హారన్లు తొలగింపు





**కర్నూలు క్రైమ్, ఆగస్టు 24 (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరంలో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం ఓల్డ్ పీసీఆర్ సర్కిల్ పరిసర ప్రాంతాల్లో వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో అధిక శబ్దం చేసే మోడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న ఐదు ద్విచక్ర వాహనాలను గుర్తించిన పోలీసులు వాటి సైలెన్సర్లను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం చేసే హారన్లను వినియోగిస్తున్న 50 ఆటోలను గుర్తించి, వాటి హారన్లను తొలగించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 55 వాహనాలపై ఎంవీఐ చట్టం ప్రకారం ఈ-చలాన్లు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ మాట్లాడుతూ పాఠశాలలు, ఆసుపత్రులు, నివాస ప్రాంతాల్లో అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోడిఫైడ్ సైలెన్సర్లు, అధిక శబ్దం చేసే హారన్లను వినియోగించకుండా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## ఏపీ బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా షేక్ మాసూమ్ వలి నమోదు

### న్యాయవాదిగా షేక్ మాసూమ్ వలి.. త్వరలో హైకోర్టులో





**వెల్దుర్తి,ఆగస్టు 24, (సీమకిరణం న్యూస్ ):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం లో లక్ష్మీనగరం గ్రామానికి చెందిన షేక్ మాసూమ్ వలి ఎంఏ బిఈడి ఎల్ ఎల్ బి విద్యార్హతలు పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు అయ్యారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించనున్నట్లు షేక్ మాసూమ్ వలి తెలిపారు. న్యాయ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. షేక్ మాసూమ్ వలి బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా నమోదు అయిన ఈ ఆనంద సమయంలో తన తల్లిదండ్రులుఉండి ఉంటే చాలా సంతోషం పడేవారని షేక్. మాసూమ్ తెలిపారు అలాగే లక్ష్మీనగరం గ్రామస్తులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో న్యాయవాదిగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం

### టీడీపీ రెండేళ్ల పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు

### మాజీ వార్డు నెంబర్ వెంకటేష్



**ప్యాపిలి ఆగస్టు 24 (సీమ కిరణం న్యూస్):** ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్యాపిలి పట్టణంలో టీడీపీ నాయకులు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వార్డు నెంబర్ వెంకటేష్ మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండికోట రమేష్, మనోహర్, దాసు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జియో దివాళి ధమాకా




టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తోపాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

# 92 వేల కార్లు రీకాల్ చేసిన హెూండా ఇండియా కారణమిదే




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా ఇండియా వివిధ మోడల్ కార్లు 90,468 యూనిట్లు రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. మరో 2,204 కార్లలో స్పేర్ పార్టులు మార్చాల్సి ఉందని పేర్కొంది. ఇందులో హెూండా సిటీ, హెూండా అమేజ్, హెూండా బ్రియో, హెూండా బీఆర్-వీ, హెూండా డబ్ల్యూఆర్-వీ, హెూండా జాజ్, హెూండా అకార్డ్ ఉన్నాయి. 2017 సెప్టెంబర్ నుంచి 2018 జూన్ మధ్య తయారైన కార్లను రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ కార్లలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపుల్లో డిఫెక్టివ్ ఇంపెల్లర్స్ ఉన్నాయని పేర్కొంది. దీనివల్ల ఇంజిన్ అర్ధంతరంగా ఆగిపోవడం లేదా ఇంజిన్ స్టార్ట్ కాకపోవడం గానీ జరుగుతుందని తెలిపింది. డిఫెక్టెడ్ కార్లలో ఫ్యుయల్ పంప్ ఉచితంగా రీప్లేస్ చేస్తామని వెల్లడించింది. నవంబర్ ఐదో తేదీ నుంచి దశల వారీగా రీప్లేస్ చేస్తామని వివరించింది.

**మోడల్ కారు %-% ఉత్పత్తి సమయం %-% ప్రభావితమైన యూనిట్లు**
**అమేజ్ %-% 2017 సెప్టెంబర్ 19 నుంచి 2018 జూన్ 30 %- 18,851**
**బ్రియో %-% 2017 ఆగస్టు 8 నుంచి 2018 జూన్ 27 %- 3,317**
**బీఆర్-వీ %-% 2017 సెప్టెంబర్ 26 నుంచి 2018 జూన్ 14 %- 4,386**
**సిటీ %-% 2017 సెప్టెంబర్ 4 నుంచి 2018 నుంచి జూన్ 29 %- 32,872**
**జాజ్ %-% 2017 సెప్టెంబర్ 4 నుంచి 2018 జూన్ 29 %- 16,744**
**డబ్ల్యూఆర్-వీ %-% 2017 సెప్టెంబర్ 5 నుంచి 2018 జూన్ 30 %- 14,298**
**అకార్డ్, అమేజ్, బ్రియో, బీఆర్-వీ, సిటీ, సివిక్, జాజ్, డబ్ల్యూఆర్-వీ %-% విడి భాగాల మార్పు - 2,204.**

# 50-ఎంపీ రేర్ కెమెరాతో గ్లోబల్ మార్కెట్లలో పోకో సీ75 ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



షియోమీ అనుబంధ సంస్థ పోకో తన పోకో సీ75 ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించింది. గత ఆగస్టులో ఆవిష్కరించిన రెడ్‌మీ 14 సీ ఫోన్‌ను రీబ్రాండ్ చేసి పోకో సీ75 ఫోన్ ఆవిష్కరించారని తెలుస్తున్నది. పోకో సీ75 ఫోన్ మీడియాటెక్ హెలియో జీ8 ఆల్ట్రా చిప్ సెట్ తో పని చేస్తుంది. 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ షియోమీ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్ మీద పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.9,170 (109 డాలర్లు), 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.10,900 (129 డాలర్లు) పలుకుతుంది. పోకో సీ 75 ఫోన్ బ్లాక్, గోల్డ్, గ్రీన్ రంగుల్లో లభిస్తుంది. 6.88 అంగుళాల హెచ్డీం (720%ఇ% 1640 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ విత్ 120 హెర్జ్ రీఫ్రెష్ రేట్, 600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, మీడియాటెక్ హెలియో జీ81 ఆల్ట్రా ప్రాసెసర్‌తో పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, అన్ స్పెసిఫైడ్ యాగ్జిలరీ లెన్స్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 4జీ ఎల్టీఈ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ, 3.5 ఎంఎం హెడ్ ఫోన్ జాక్, యూఎస్బీ టైప్ %-% సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. అంబియెంట్ లైట్ సెన్సర్, యాక్సెలరో మీటర్, ఈ-కంపాస్, వర్చువల్ ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి. 18వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది.

# ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 18 శాతం వృద్ధి




ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ద్వితీయ త్రైమాసికంలో రూ.12,948 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 18.8 శాతం వృద్ధిరేటు సాధించింది. స్టాండలోన్ పద్ధతిలో బ్యాంకు లాభం రూ.10,261 కోట్ల (2023-24) నుంచి రూ.11,746 కోట్లకు చేరుకున్నది. గత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంతో పోలిస్తే బ్యాంకు పూర్తి ఆదాయం రూ.40,697 కోట్ల నుంచి రూ.17,714 కోట్లకు పెంచుకున్నది. కీలక నికర వడ్డీ ఆదాయం 9.5 శాతం పుంజుకుని రూ.20,048 కోట్లకు చేరుకున్నది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సెప్టెంబర్ త్రైమాసికంలో వడ్డీ ఆదాయం రూ.34,920 కోట్ల నుంచి రూ.40,537 కోట్లకు పెరిగింది. స్థూల మొండి బకాయిలు 2.48 శాతంగా ఉంటే నికర మొండి బకాయిలు 0.42 శాతానికి దిగి వచ్చాయి.

# కార్లపై పండుగ డిస్కౌంట్ 3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు



పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమ వద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

### టాటా నెక్సాన్

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

### నిస్సాన్ మ్యాగ్నైట్

నిస్సాన్ మ్యాగ్నైట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

### మారుతి గ్రాండ్ విటారా

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

### కియా సెల్టోస్

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 -20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

### సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

### టాటా సఫారి

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49-27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

### ఎంజీ హెక్టార్

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

### మారుతి జిమ్నీ

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

### మహీంద్రా ఎక్స్‌యూవీ 400

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.

# వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉన్నారా ఈ ఐడియా మీ జీవితాన్ని మార్చేస్తుంది



ప్రస్తుతం వ్యాపారం చేయాలనుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు కూడా ఉద్యోగం కంటే వ్యాపారానికే పెద్ద పీట వేస్తున్నారు. తాము నాలుగు రూపాయలు సంపాదించడంతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందుకోసం రకరకాల మార్గాలను ఎంచుకొని ముందుకు సాగుతున్నారు. నష్టాలు లేని, పెట్టుబడి తక్కువగా ఉండే వ్యాపారాలను మొదలు పెడుతున్నారు. అలాంటి ఒక మంచి బిజినెస్ ఐడియా గురించి ఈరోజు తెలుసుకుందాం. ప్రస్తుతం ముత్యాల సాగుకు మంచి డిమాండ్ ఉంది. మార్కెట్లో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ముత్యాల తయారీ ఉండడం లేదు. అందుకే ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వార కళ్లు చెదిరే లాభాలు ఆర్జించవచ్చు. ఇంతకీ ముత్యాలను ఎలా తయారు చేస్తారు.? ఈ వ్యాపారం ప్రారంభించేందుకు ఎంత పెట్టుబడి అవసరపడుతుంది.? లాభాలు ఎలా ఉంటాయి లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ముత్యాలను సాగుకు అక్టోబర్ డిసెంబర్ సరైన సమయంగా చెబుతుంటారు. ఈ సాగును ప్రారంభించాలంటే 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నీటి కొలను నిర్మించుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఆయిస్టలరను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక్కో ఆయిస్టర్ నుంచి ఒక ముత్యతం లభిస్తుంది. ఆయిస్టర్ల ధర విషయానికొస్తే రూ. 15 నుంచి రూ. 25 వరు ఉంటుంది. ఉదాహరణకు మీరు ఒక వంద ఆయిస్టర్లతో వ్యాపారం ప్రారంభించారనుకుంటే రూ. 20 వేల పెట్టుబడి అవసరపడుతుంది. ఆయిస్టర్ నుంచి ముత్తం తయారవ్వడానికి 15 నుంచి 20 నెలలు పడుతుంది. మార్కెట్లో ఒక్కో ముత్యం ధర నాణ్యత బట్టి రూ. 300 నుంచి రూ. 1500 వరకు ఉంటుంది. ఇక మరింత నాణ్యమైన ముత్రాలకు అంతర్జాతీయ మార్కెట్లో ఏకంగా రూ. 10 వేల వరకు కూడా ఉన్నాయి. సరాసరి ఒక్కో ముత్యం రూ. 1000 చొప్పున అమ్ముడుపోయినా రూ. లక్షల్లో డబ్బులు సంపాదించొచ్చు. ముత్యాల సాగుకు ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ శిక్షణ ఇస్తుంది.

# నవంబర్ 1 నుంచి టెలికాం రంగంలో భారీ మార్పు ఇకపై మీకు నో టెన్షన్

















మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు వారం తర్వాత అమల్లోకి రానున్నాయి. ఇటీవల టెలికాం నిబంధనలను మార్చింది. ఫేక్, స్పామ్ కాల్స్ నిరోధించడానికి ట్రాయ్ ప్రధానంగా నిబంధనలను తీసుకువచ్చింది. ట్రాయ్ చేసిన కొత్త మార్పులు నవంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తాయి. అందుకే మీరు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ వంటి ఏదైనా ఆపరేటర్‌కు కస్టమర్ అయితే అది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇటీవల టెలికాం నిబంధనలను మార్చింది. ఫేక్, స్పామ్ కాల్స్ నిరోధించడానికి ట్రాయ్ ప్రధానంగా నిబంధనలను తీసుకువచ్చింది. ట్రాయ్ చేసిన కొత్త మార్పులు నవంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తాయి. అందుకే మీరు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ వంటి ఏదైనా ఆపరేటర్‌కు కస్టమర్ అయితే అది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల ట్రాయ్ టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు అమల్లోకి రానున్నాయి. మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల ట్రాయ్ టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు అమల్లోకి రానున్నాయి. మెసేజ్ డిటెక్షన్ అంటే.. మొబైల్ ఫోన్‌ల నుండి వచ్చే అన్ని ఫేక్ కాల్స్, మెసేజ్‌లను ఆపడానికి పనిచేసే సిస్టమ్ ఇది. నవంబర్ 1, 2024 నుండి మీ ఫోన్‌కి నకిలీ, స్పామ్ కాల్‌ల పర్యవేక్షణ పెరుగుతుంది. ఈ కొత్త %ు=ూ×% నియమం నకిలీ కాల్‌లను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభం చేస్తుంది. మెసేజ్ డిటెక్షన్ అంటే.. మొబైల్ ఫోన్‌ల నుండి వచ్చే అన్ని ఫేక్ కాల్స్, మెసేజ్‌లను ఆపడానికి పనిచేసే సిస్టమ్ ఇది. నవంబర్ 1, 2024 నుండి మీ ఫోన్‌కి నకిలీ, స్పామ్ కాల్‌ల పర్యవేక్షణ పెరుగుతుంది. ఈ కొత్త %ు=ూ×% నియమం నకిలీ కాల్‌లను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభం చేస్తుంది. ఆగస్టు నెలలో అన్ని టెలికాం ఆపరేటర్లకు ట్రాయ్ నోటీసులు జారీ చేసింది. టెలిమార్కెటింగ్ లేదా ఏదైనా ప్రమోషన్‌కు సంబంధించిన బ్యాంకులు, ఇ-కామర్స్, ఆర్థిక సంస్థల నుండి వచ్చే అన్ని సందేశాలను బ్లాక్ చేయాలని %ు=ూ×% తెలిపింది. ఆగస్టు నెలలో అన్ని టెలికాం ఆపరేటర్లకు ట్రాయ్ నోటీసులు జారీ చేసింది. టెలిమార్కెటింగ్ లేదా ఏదైనా ప్రమోషన్‌కు సంబంధించిన బ్యాంకులు, ఇ-కామర్స్, ఆర్థిక సంస్థల నుండి వచ్చే అన్ని సందేశాలను బ్లాక్ చేయాలని %ు=ూ×% తెలిపింది. టెలిమార్కెటింగ్ సందేశాలు, కాల్‌లను నిరోధించాలని ట్రాయ్ తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ సిస్టమ్ ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. అయితే, కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత ఇది కొందరికి సమస్యగా మారుతుంది. టెలిమార్కెటింగ్ సందేశాలు, కాల్‌లను నిరోధించాలని ట్రాయ్ తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ సిస్టమ్ ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. అయితే, కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత ఇది కొందరికి సమస్యగా మారుతుంది. సమస్య ఏమిటంటే అవసరమైన బ్యాంకింగ్ సందేశాలు, ఓటీపీలను స్వీకరించడంలో ఇది ఆలస్యం కావచ్చు. అటువంటి పరిస్థితిలో ఆన్‌లైన్ చెల్లింపులు బ్లాక్ కావచ్చు. భారతదేశంలో ప్రతిరోజూ దాదాపు 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు వస్తున్నాయి. సమస్య ఏమిటంటే అవసరమైన బ్యాంకింగ్ సందేశాలు, ఓటీపీలను స్వీకరించడంలో ఇది ఆలస్యం కావచ్చు. అటువంటి పరిస్థితిలో ఆన్‌లైన్ చెల్లింపులు బ్లాక్ కావచ్చు. భారతదేశంలో ప్రతిరోజూ దాదాపు 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు వస్తున్నాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com